ఐదోతరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పాలకుర్తి, జనవరి 5: గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి ప్రవేశాల కోసం విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఏ లక్ష్మి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరంలో 5వ తరగతిలో ప్రవేశాలకు ఈనెల 6వరకు దరఖాస్తులు చేసుకోవాలని, ఫిబ్రవరి11న ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆమె వివరించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

జఫర్‌గఢ్, జనవరి 5 : మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం(నేడు) నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీధర్‌స్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీవో కార్యాలయ సమావేశపు హాల్‌లో ఎంపీపీ రడపాక సుదర్శన్ అధ్యక్షతన ఉదయం 11గంటలకు నిర్వహించనున్న ఈ సమావేశానికి ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, ఆయాశాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

'రేషన్‌కార్డు లేని వారికీ పథకాలు వర్తింపజేయాలి'

పాలకుర్తి, జనవరి 5 : రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో నిర్వహిస్తున్న గ్రామసభల్లో కొత్త రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులను మంజూరు చేయడంతోపాటు ఆరు గ్యారెంటీలను వర్తింపజేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమ న్న శుక్రవారం కోరారు. రేషన్‌కార్డులు లేకపోవడంతో అనేక మంది ప్రజలు నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పథకాలను కొత్త రేషన్‌కార్డులతో పాటు అర్హులైన వారికి పథకాలను వర్తింపజేయాలన్నారు.



చండికా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఆలయ అర్చకులు

చండికా అమ్మవారికి అభిషేకాలు

పాలకుర్తి, జనవరి 5: స్వయంభు సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి క్షీరగిరి క్షేత్రంలో కొలువుదీరిన చండికా అమ్మవారికి ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకాలు చేశారు. శుక్రవారం అమ్మవారికి ప్రీతికరమైనది కావడంతో తెల్లవారుజామునే అర్చకులు సుప్రభాతంతో మేల్కొల్పి పూజలు చేశారు. అనంతరం చండిక అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, కుంకుమార్చన నిర్వహించారు. హారతి సమర్పించి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనభాగ్యం కల్పించారు. ఆలయ అర్చకులు దేవగిరి అనిల్‌శర్మ, దేవగిరి సునీల్‌శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

అయోధ్య రామోత్సవ్‌కు సమ్మయ్య బృందం

దేవరుప్పుల, జనవరి 5: ఈనెల 22న అయోధ్య రామాలయంలో రాముడి విగ్రహ ప్రతిష్ఠాపనను పురస్కరించుకొని ఈనెల 14నుంచి రామోత్సవ్ పేర రామాయణ కళా ప్రదర్శనలు నిర్వహించనున్నారు. అందులో పాల్గొనే అరుదైన అవకాశం మండలంలోని అప్పిరెడ్డిపల్లికి చెందిన రాష్ట్ర కళారత్న అవార్డు గ్రహీత, చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య బృందానికి దక్కింది. నాగ్‌పూర్‌కు చెందిన సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ ఆహ్వానం మేరకు గడ్డం సమ్మయ్యతో కూడిన 15మంది కళాకారులు రామాయణ గాథను చిందు యక్షగానం రూపంలో ప్రదర్శించనున్నట్లు గడ్డం సమ్మయ్య తెలిపారు.

గడ్డం సమ్మయ్య

దరఖాస్తుదారులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి

- జడ్పీ సీఈవో అనిల్‌కుమార్
- కొనసాగుతున్న 'ప్రజాపాలన'

బచ్చన్నపేట/జఫర్‌గఢ్/నర్మెట/దేవరుప్పుల/ లింగాలఘనపురం, జనవరి 5: ప్రజా పాలన అభయహస్తం ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తు చేసుకుంటున్న ప్రజలకు అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జడ్పీ సీఈవో అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని నారాయణపురం, సాల్వాపూర్, పడమటికేశ్వాపూర్, తమ్మడపెల్లిలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణ, మండల ప్రత్యేక అధికారులు ఇస్మాయిల్, బాలకృష్ణ, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, సర్పంచ్‌లు గిద్దల రమేశ్, మాసపేట రవీందర్‌రెడ్డి, మేకల కవిత, కీసరలక్ష్మి, ఎంపీటీసీ గూడెపు లతశ్రీ, పీఆర్ ఏఈ శ్రీనివాస్‌రావు, ఏపీవో కృష్ణ పాల్గొన్నారు. జఫర్‌గఢ్ మండలంలోని రఘునాథపల్లి, ముగ్దుంతండా, ఒబులాపూర్‌లో శుక్రవారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఎంపీపీ రడపాక సుదర్శన్, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవో వాసం రామ్మూర్తి హాజరయ్యారు. సర్పంచ్ లు బొమ్మినేని శ్రీదేవి, బానోత్ లక్ష్మి, నీరజారెడ్డి అధ్యక్షత వహించగా దరఖాస్తులను అధికారులతో కలిసి ఆర్డీవో స్వీకరించారు. ఎంపీపీ సుదర్శన్, పీఏసీఎస్ చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు మాట్లాడుతూ ఆరు పథకాలను అర్హులైన వారికి అందించాలన్నారు. మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, తహసీల్దార్ ఆంజనేయులు, ఆర్ఐ అనిల్ బాబు పాల్గొన్నారు. నర్మెట మండలంలోని కన్నెబోయినగూడెం, మల్కపేట, మాన్‌సింగ్‌తండా గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన గ్రామసభలు జరిగాయి. సర్పంచ్ కంతి హేమలత, బానోత్ రజిత, కున్సోత్ పావని మాట్లాడారు. మండల స్పెషల్ ఆఫీసర్లు దామోదర్‌రావు, ప్రసాద్, ఎంపీడీవో ఖజామొయిను ద్దీన్, ఆర్ఐలు సాయిబాబు, ఎంపీవో అరవింద్ పాల్గొన్నారు. దేవరుప్పుల మండలంలోని నీర్మాల, రామరాజుపల్లి, సీత్యాతండా, లక్ష్మాతండాల్లో శుక్రవారం ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీవో ఉమామహేశ్వర్ తెలిపారు. నీర్మాలలో 713 కుటుంబాలకు 605, రామరాజుపల్లిలో 376 కుటుంబాలకు 245, లక్ష్మాతండాలో 197 కుటుంబాలకు 119, సీత్యాతండాలో 171 కుటుంబాలకు 141 దరఖాస్తులు అందజేయగా, 12,376కు చేరినట్లు ఎంపీడీవో తెలిపారు. లింగాలఘనపురం మండలంలోని నవాబుపేట, సిరిపురంలో శుక్రవారం అధికారులు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టారు. సిరిపురంలో 4 కౌంటర్ల ద్వార 590, నవాబుపేటలో 4 కౌంటర్ల ద్వార 570 దరఖాస్తులను స్వీకరించారు. స్పెషలాఫీసర్లు లత, శంకరయ్య, తహసీల్దార్ వినయలత, ఎంపీడీవో సురేందర్‌నాయక్, ఎంపీవో మల్లికార్జున్, సర్పంచ్‌లు మర్రి లక్ష్మిభాస్కర్‌రెడ్డి, బూడిద జయరాజేశ్వర్‌గౌడ్, ఎంపీటీసీలు బర్ల మాధవీకుమార్, తీగల సిద్దూగౌడ్, ఏఈలు శంకరయ్య, శ్రీనివాస్, రోహిణి, జాన్సీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హంసమ్మ, సావిత్రి, సీతారామనాయుడు, పంచాయతీ కార్యదర్శులు బొట్ల శంకర్, ప్రవీణ్‌కుమార్, ప్రవీణ్, రాకేశ్, సురేశ్ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్,: రఘునాథపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న ఆర్డీవో రామ్మూర్తి



నర్మెట: కన్నెబోయినగూడెంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

దేవరుప్పుల మండల పరిషత్‌లో దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్న సిబ్బంది

జనగామ మున్సిపాలిటీలో 17,202 దరఖాస్తులు

జనగామ చౌరస్తా: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన అభయహస్తం ఆరు గ్యారెంటీలకు గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తుండగా, జనగామ మున్సిపాలిటీలోని 30 వార్డుల్లో వాటి సంఖ్య శుక్రవారం వరకు 17,202కు చేరింది. శనివారం కూడా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తామని మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ చంద్రమౌళి తెలిపారు. పట్టణంలో ఇప్పటివరకు 17వేల 202 దరఖాస్తులు స్వీకరించగా, అందులో ఆరు గ్యారెంటీల పథకానికి సంబంధించినవి 1,363, రేషన్ కార్డు, ఇతరాల 3,563 ఉన్నట్లు వివరించారు. శుక్రవారం ఒక్కరోజే 15, 16, 18, 19, 24, 26వ వార్డుల్లో 3,057 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. అందులో ఆరు గ్యారెంటీల పథకానికి 2,388 దరఖాస్తులు కాగా, దరఖాస్తులు రేషన్‌కార్డు, ఇతరాలవి 669 ఉన్నట్లు తెలిపారు. 26వ వార్డుతో పాటు పలు వార్డుల్లో జరిగిన ప్రజా పాలన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య పరిశీలించారు. 15, 16, 18, 19, 24, 26వ వార్డుల కౌన్సిలర్లు మారబోయిన పాండు, రాంచందర్, గాడిపెల్లి ప్రేమలతరెడ్డి, బండ పద్మ యాదగిరిరెడ్డి, గంగరబోయిన మల్లేశ్ పాల్గొన్నారు.

దరఖాస్తులను పకడ్బందీగా ఆన్‌లైన్ చేయాలి

- కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య
- 'ప్రజా పాలన' డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ

జనగామ చౌరస్తా, జనవరి 5: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను పకడ్బందీగా ఆన్‌లైన్ వెబ్‌సైట్ ఐడీలో నమోదు చేయాలని కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్ చేసే సమయంలో దరఖాస్తుదారు పేరు, వారు ఏయే ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారు, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు వివరాలతోపాటు దరఖాస్తు ఫారంలో నమోదు చేసిన ప్రతి అంశాన్ని పక్కాగా ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని ఆదేశించారు. జనవరి 6వ తేదీ(నేటి) వరకు ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందన్నారు. శనివారం నుంచే దరఖాస్తులను ప్రజాపాలన ప్రత్యేక వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ చేయాలని సూచించారు. దరఖాస్తు పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని తెలిపారు. అదనపు కలెక్టర్ పర్మార్ పింకేశ్‌కుమార్, డీఏవో వినోద్‌కుమార్, కలెక్టరేట్ ఏవో రవీందర్, రాంప్రసాద్, దుర్గారావు పాల్గొన్నారు.

డేటా ఎంట్రీ ఆపరేటర్ల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ శివలింగయ్య

'కడియం'ను కలిసిన సర్పంచ్‌లు

లింగాలఘనపురం, జనవరి 5: మండలంలోని సర్పంచ్‌లు జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. తొలిసారిగా ఎమ్మెల్యేను కలిసినందున పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో సర్పంచ్‌లు దూసరి గణపతి, కత్తుల శ్రీపాల్‌రెడ్డి, చిట్ల స్వరూపరాణీభూపాల్‌రెడ్డి, నాయిని వాణీసురేందర్‌రెడ్డి, తుంగ స్రవంతీనాగ రాజు, పరకాల రాజు, బోళ్ల సత్యనారాయణ, కాటం విజయకుమారస్వామి, చౌదరపెల్లి శ్వేతాపూర్ణచందర్, కడారి కృష్ణ, విండో చైర్మన్ మల్ల శ్రీశైలం, బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి గవ్వల మల్లేశం, బీఆర్ఎస్ నాయకులు కొమ్మరాజుల నరసింహ, కేమిడి యాదగిరి, ఎడ్ల రాజు, లింగాల వెంకటేశ్, కొత్తకొండ గంగాధర్, గొరిగె రాజు పాల్గొన్నారు.

కడియం శ్రీహరిని కలిసిన మండల సర్పంచ్‌లు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **KANDIMALLA MADHAVI LATHA** (Old Name), **W/O. KANDIMALLA SUBAS CHANDRA**, H.No. 16-7-280/193, Ramky Enclave, AJ Mills Colony, Laxmipuram, Warangal Dist.- 506002, T.S., Hereby I declare that, I have Changed my name to **MADHAVI LATHA PINNELLI** (New Name).
NTW-0336

CHANGE OF NAME

I, **GODISHALA SURAMMA, W/o. Late GODISHALA SAMBAIAH** (Old Name), R/o H.No. 2-9-342, Sneha Nagar, Hanamkonda Mandal, Hanumakonda Dist., T.S., I have changed my name as **GODISHALA SUJATHA** (New name) for all future purposes.

LEASE/ RENT

★SVSL ARCADE for Corporate IT-Banks, Retail, Co-Working, Super Markets, Show Rooms etc., 10725 Sq.Fts built-up Buildings, Near: EPF Office, New Darga, NIT Road, Wgl. Cell: 8463900555, 9849197838.
NTW-323112

డాక్యుమెంట్ పోయినది

తేది: 25-03-2023 రోజున హన్మకొండ చౌరస్తా నుండి రాయపురం ఆటోలో వెళ్తుండగా ఒరిజినల్ రిజిస్టార్ ప్లాటు డాక్యుమెంట్ నెం. 8344/2013 సర్వే నెం. 142, శ్రీ కంచర్ల కరుణకర్, తండ్రి: కంచర్ల కుమారస్వామికి చెందిన 200 గజల స్థలం ఒరిజినల్ డాక్యుమెంటు పోయినవి. దొరికినవారు సంప్ర:
8309064880

WANTED

jobs Apply Now!

★ICICI, HDFC, Axis, Indusland Banks Personal Loans & Credit Cards for Sales. Exp. & Freshers, Female Tele Callers కావలెను. Salary+Inc., Job Location: HNK. Cont: 8886188690, 9393113929.
NTW-5683

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407

VEHICLES FOR SALE

★TS03UB-1115 Gopu Sammi Reddy AL PSV BUS 2015 Auction Date: 06-01-2024, Place: Shriram Auto Mall, Indian Ltd. Warangal. Cont: SHRIRAM FINANCE LIMITED, H.No. 15-1-237, 2nd Floor, Opp: LB College, Mulugu Road, Cell: 9849981545, 9966196881.
NTW-13449

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ డైరీ ఆవిష్కరణ

జనగామ చౌరస్తా, జనవరి 5: తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జనగామ జిల్లా కమిటీ 2024 డైరీ, క్యాలెండర్, గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశ పరీక్ష ప్రచార కరపత్రాలను శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య వేర్వేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు 5వ తరగతిలో చేరడానికి జనవరి 6లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చే సుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు వచ్చే నెల ఫిబ్రవరి 11న ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రోజు రామస్వామి, అంబటి రాజయ్య, మర్రి జనార్ధన్‌రెడ్డి, జీఎస్ మల్లారెడ్డి, జీ క్యాథరిన్, కొత్తూరి సంపత్ కుమార్, రామచంద్రం, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ సమన్వయ అధికారి, ప్రిన్సిపాల్ కనగాల శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ నర్సింహులు, నాగేశ్వర్‌రావు, పండరి పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి పోగుల నరేందర్‌గౌడ్

జనగామ చౌరస్తా, జనవరి 5 : రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా కార్యదర్శి పోగుల నరేందర్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ధర్మకంచ జడ్పీ హైస్కూల్‌లో ఉమ్మడి జిల్లాకు చెందిన 14ఏళ్లలోపు బాలబాలికలకు జిల్లా స్థాయి కబడ్డీ సెలక్షన్స్ టోర్నమెంట్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ ఏఎంవో శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ క్రమ శిక్షణతోపాటు మానసిక, శారీరక ఆరోగ్యానికి క్రీడలు ఉపయోగపడుతాయని అన్నారు. త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనడానికి జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభకనబర్చిన క్రీడాకారులతో ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టు ఎంపిక చేశారు. ఈనెల 15, 16, 17 తేదీల్లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను జనగామ పట్టణ కేంద్రంలోని ధర్మకంచ జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించే అవకాశం ఉందని ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నరేందర్ గౌడ్ తెలిపారు. జడ్పీహెచ్ఎస్ ధర్మకంచ, ఓబుల్ కేశవాపూర్ ప్రధానోపాధ్యాయులు భూపతి, వీరాంజని, సీనియర్ కబడ్డీ ప్లేయర్ సురేందర్ పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా కబడ్డీ జట్టుతో విద్యాశాఖ అధికారులు

గ్రూప్స్ ఫౌండేషన్ కోర్సుకు ఫ్రీ శిక్షణ

జనగామ చౌరస్తా, జనవరి 5: తెలంగాణ రాష్ట్రం వెనుకబడిన తరగతుల ఉద్యోగ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం (బీసీ స్టడీ సర్కిల్) హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో గ్రూపు 1, 2, 3, 4 ఫౌండేషన్ కోర్సుకు జిల్లాలోని నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జనగామ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బీ రవీందర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎంపీవీ ప్రసాద్ సూచ న మేరకు జిల్లాలో అర్హులైన అభ్యర్థులు ఈనెల 8వ తేదీ నుంచి 20వ తేదీలోగా వెబ్‌సైట్ www.tsbcstudycir cle.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.5లక్షల్లోపు ఉండాలని తెలిపారు. రిజర్వేషన్, డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక ఉంటుందని వివరించారు. 0870-2571192, 040-24071178/27077929లో సంప్రదించాలని తెలిపారు.

వధువుకు పుస్తె మట్టెలు అందిస్తున్న పూర్వ విద్యార్థులు

మిత్రుడి కూతురు వివాహానికి పుస్తె మట్టెల బహూకరణ

దేవరుప్పుల, జనవరి 5: మిత్రుడి కూతురు వివాహానికి స్నేహితులు పుస్తె మట్టెలు బహూకరించి ఆదర్శంగా నిలిచారు. 1993-94 విద్యాసంవత్సరంలో దేవరుప్పుల ఉన్నత పాఠశాల పదోతరగతి చదివిన చింత ఇస్తారి, రేణుక దంపతుల కూతురు శ్రీవాణి, యాకన్న వివాహం స్థానిక భార్గవీ గార్డెన్‌లో శుక్రవారం ఉండగా తోటి పూర్వ విద్యార్థులు పుస్తె మట్టెలను అందజేశారు. పూర్వ విద్యార్థులు బుక్క శ్రీధర్, గుంటిపల్లి యాకయ్య, బుర్ర పద్మ, స్వర్ణలత, యామ సంతోష్, తీగల శ్రీనివాస్, కోనేటి లక్ష్మయ్య వధువుకు అందజేశారు. వివాహానికి బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, నాయకులు ఏల సుందర్, జోగు సోమనర్సయ్య, అయిలయ్య, చింత సోమనర్సయ్య, జోగు అయిలుమల్లు, యాత్ నాయకులు ఉప్పుల పరశురాములు, ఎల్లేశ్, సామ్రాట్, ప్రదీప్, సురేశ్ హాజరయ్యారు.

'పాగాల'కు ఘన నివాళులు

సంపత్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 5 : జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా సంతాపంగా మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేశారు. షెడ్యూల్ ప్రకారం శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించాల్సి ఉండగా ఎంపీపీ కందుల రేఖా గట్టయ్య, మండల వైస్ ఎంపీపీ చల్లా సుధీ రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీధర్‌స్వామి హాజరయ్యారు. ముందుగా సంపత్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ కందుల రేఖా గట్టయ్య, మండల వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి తెలిపారు. ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, రజాక్ యాదవ్, బూర్ల లతాశంకర్, గండి విజయలక్ష్మి, సర్పంచ్‌లు అనుమాల మల్లేశం, బూర్ల విష్ణు, కందుల శ్రీలత, మండల వ్యవసాయాధికారి చంద్రన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోచన్నపేటలో అయోధ్య అక్షింతల ఊరేగింపు

బచ్చన్నపేట, జనవరి 5: అయోధ్య పూజిత అక్షింతలను పోచన్నపేటలో శుక్రవారం ఊరేగించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప, రామమందిర తీర్థ క్షే త్ర ట్రస్ట్ కమిటీ సభ్యులు, ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌లు దొంతుల శేఖర్, పార్టీ మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి, నాగేశ్, సర్పంచ్ మంజులా మల్లేశ్, ఎంపీటీసీ అరుణాఐలయ్య పాల్గొన్నారు.

పోచన్నపేటలో రాముడి అక్షింతలను ఊరేగిస్తున్న భక్తులు

భార్యపై కత్తిపీటతో దాడి

బచ్చన్నపేట, జనవరి 5: డబ్బులు ఏం చేశావని అడిగిన భార్యపై భర్త కత్తిపీటతో దాడి చేసిన ఘటన శుక్రవారం మండలంలోని కొడవటూరులో జరిగింది. ఎస్సై సతీశ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన దండగుల నరేశ్‌కు లక్ష్మితో 18ఏండ్ల క్రితం వివాహం జరిగింది. మద్యానికి బానిసైన అతడు తరచూ లక్ష్మిని కొడుతూ, చిత్రహింసలకు గురిచేస్తుండేవాడు. కాగా, ఇంట్లో దాచిన డబ్బులను నరేశ్ తీసుకెళ్లగా వాటిని ఏం చేశావని ఆమె నిలదీసింది. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురై కత్తిపీటతో ఆమెపై దాడి చేసి మెడ నరకాలని యత్నించగా చేతులు అడ్డు పెట్టడంతో గాయాలయ్యాయి. గమనించిన కుమారుడు ఆమెను జనగామ దవాఖానకు చికిత్స కోసం తరలించాడు. లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నరేశ్‌ను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై వివరించారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మార్కెట్ వైస్ చైర్మన్ చందర్‌రెడ్డి

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 5: మండలంలోని తానేదార్‌పల్లికి చెందిన గాదె (కొత్త) వెంకటస్వామి(50) శుక్రవారం కాలు జారి కిందపడడంతో దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతిచెందాడు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, మార్కెట్ వైస్ చైర్మన్ చందర్‌రెడ్డి సందర్శించి మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి రూ.4వేల ఆర్థికసాయం అందించారు. సర్పంచ్ గాదె చంద్రయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కంసాని రాజిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మాచర్ల రఘురాములు, గ్రామ మాజీ అధ్యక్షుడు మంతెన ధర్మారెడ్డి, గాదె పురుషోత్తం, గాదె సుధాకర్, కూరెల్లి జనార్ధన్ రెడ్డి, గుండె రంజిత్ తదితరులు పాల్గొన్నారు.